



RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ గురువారం 25-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 195 పేజీలు : 4 వెల : రూ 2-00

## పిడిఎస్యూ అసెంబ్లీ ముట్టడి..అరెస్టు

హైదరాబాద్,చలో అసెంబ్లీకి పిడిఎస్యు పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలి. విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి పెట్టాలని అసెంబ్లీ ఎదుట ధర్నాకు పిలుపునిచ్చింది . పోలీసులు రిని అడ్డుకొని ఎక్కడికి అక్కడ అరెస్టులు చేశారు. బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి. యూనివర్సిటీలలో రెగ్యులర్ విసీ లను నియమించాలి. నీట్ బాధితులకు న్యాయం చేయాలి నీట్ పరీక్షల నిర్వహణ రాష్ట్రానికి ఇచ్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి బోధన బోధనేతర పోస్టింగ్లు అన్నిటిని కూడా పూర్తి చేయాలి. యూనివర్సిటీలలో సదుపాయాల నిమిత్తం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ధర్నాకు దిగారు.

## రాజ్యసభ నుంచి ప్రతిపక్ష నాయకుల వాకౌట్

### ఈ ధోరణి ప్రజాస్వామ్యానికి ముప్పు అన్న ధన్కర్




న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిన్న వివక్షపూరితమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని నిరసన తెలుపుతూ ప్రతిపక్షనాయకులు నేడు(బుధవారం) రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. తాను రైతు నాయకులను ఆహ్వానించినప్పటికీ వారిని పార్లమెంటు ప్రాంగణంలోకి అనుమతించలేదని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. " వారు రైతులు కనుకే వారిని అనుమతించి ఉండకపోవచ్చు. మేమే ఇక వారిని వెళ్లి కలుస్తాము" అన్నారు. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ " బడ్జెట్ కొందరికే సంతోషాన్ని కలిగించింది. ఇద్దరికి తప్పించి మిగతా వారందరికీ శూన్య హస్తం చూపింది" అన్నారు. రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్కర్ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాక " వారి ప్రవర్తన సరిగా లేదు. అంతరాయాన్ని రాజకీయ వ్యూహంగా, ఆయుధంగా మలచుకుంటున్నారు. దీని వల్ల ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడగలదు" అన్నారు. ఇదిలావుండగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బడ్జెట్ లో తమిళనాడును నిర్లక్ష్యం చేసినందుకు జులై 27న జరుగనున్న 'నీతి ఆయోగ్ సమావేశం' ను బహిష్కరించనున్నానని ప్రకటించారు. తమిళనాడుతో పాటు కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఈ సమావేశాన్ని బహిష్కరించనున్నాయి. కాగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ " కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగా, రాజకీయ ఏకపక్షంగా ఉంది" అని విమర్శించారు. ప్రజల సంక్షేమానికి కాక కేవలం ఎన్ డిఏ మిత్రపక్షాలను సంతుష్ట పరిచేలా బడ్జెట్ ఉందని కూడా ఆమె అన్నారు.

## మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేం సరిపోతాం..



### సీఎం రేవంత్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్..!

హైదరాబాద్, జూలై 24, తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మంగళవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై తీర్మానానికి సంబంధించి ప్రభుత్వం చర్చను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు అంశాలపై స్పందించారు. అలాగే, సభకు కేసీఆర్ రాకపోవడంపై స్పందించారు. దీనికి కేటీఆర్ ధీటుగా బదులు ఇచ్చారు. కేసీఆర్ గురించి, మా పార్టీ గురించి మాట్లాడే మాటలకు ఒకే సమాధానం చెబుతున్నానన్నారు. ఇక్కడుండే నాయకుడి స్థాయికి మేం చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. ఆయన వచ్చినా రాకపోయినా తప్పకుండా సమాధానం చెప్పే సత్తా మాకుందని స్పష్టం చేశారు. మీ సత్తా కూడా తెలుసునని.. కేసీఆర్ అవసరం లేదని.. మీకు తాము సరిపోతామన్నారు. తమకు సమాధానం చెప్పాలన్నారు. తీర్మానమని చెప్పారని ఎక్కడ ఉందని ప్రశ్నించారు. సీఎం తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారని.. మీరు ప్రవేశపెట్టిన తీర్మానం ఏదీ? అంటూ మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. తీర్మానం లేకుండా చర్చ ఎక్కడున్నది ? ఇది స్వల్పకాలిక చర్చనా? తీర్మానమా? ఏం పెడుతున్నరో కూడా తెలియకుండా సభను నడుపుతున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ప్రవేశపెడుతామన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. తాము పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపామని.. తీర్మానం ప్రవేశపెట్టే ముందు సంప్రదాయం ఏంటంటే.. అసలు ప్రభుత్వం ఏం చెప్పదలచుకున్నది ? ఏ అంశంపై చర్చ చేయదలచుకున్నది ? దానికి సంబంధించి ప్రతులు అందరికీ పంచాలి. ముఖ్యమంత్రి గతంలో మంత్రిగా పనిచేయలదని.. సభా వ్యవహారాలు అనుభవం లేకపోవచ్చన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి సీనియర్ అని.. గతంలో శాసనసభ వ్యవహారాలు నిర్వహించారన్నారు. తాము చర్చలో పాల్గొంటామని.. బ్రహ్మాండంగా అభిప్రాయం చెబుతామన్నారు. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ఊడాలన్నారు. తాము సిన్సియర్‌గా చెబుతున్నామని తమ పార్టీ తరఫున సీఎం, శ్రీధర్‌బాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ స్వాగతిస్తున్నామని.. మద్దతిస్తామన్నారు. అయితే, దీనికి స్పందించిన సీఎం సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని.. అంతకంటే దారుణమంటూ అసందర్భ వ్యాఖ్యలు చేశారు. తాను జిల్లా పరిషత్, శాసన మండలి, శాసన సభ్యుడిగా, ఎంపీగా పని చేసిన.. ఇవాళ సీఎంగా పని చేస్తున్నానని.. స్వయంకృషి, కష్టపడి తెలుసుకొని అవగాహన కల్పించుకొని సభలోకి వచ్చాం. అయ్య, తాతపేరు చెప్పుకొని రాలేదన్నారు. సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. ఓపిక లేక రన్నింగ్ కామెంట్రీ అవసరమా? అని ప్రశ్నించారు. తాను కూడా పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి పదవి కొట్టేసినవ్ అనొచ్చు.. మాట్లాడడం తాను కూడా మాట్లాడుతానన్నారు. అయ్యల పేర్లు చెప్పి పదవులు అంటే రాహుల్ గాంధీని అంటున్నడా? రాజీవ్ గాంధీని అంటున్నడా ? అనేది నాకు తెలియదన్నారు. అయ్యల పేర్లు, మేనేజ్‌మెంట్ కోటా అని సభా నాయకుడు మాట్లాడొచ్చా? అంటూ నిలదీశారు. స్పీకర్ తమ హక్కులను కాపాడాలన్నారు. వారు మాట్లాడి నప్పుడు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తాము ఇవాళ మేం స్పష్టంగా చెబుతున్నామని.. గవర్నమెంట్ ఏదైతే చర్చ ప్రారంభిం చిందో.. ఆ చర్చను స్వాగతిస్తున్నా మన్నారు. వందశాతం సమర్థిస్తున్నాం అని చెబుతున్నామని.. ఈ బిజినెస్‌లో తీర్మానం అని ఇచ్చారని గుర్తు చేశారు. సబ్జెక్ట్‌పై చర్చ ఉంటే.. చర్చకు స్టేట్‌మెంట్ ఇవ్వాలని.. అప్పుడే సభ్యులు సిద్ధమవుతారన్నారు.

## 1.5 టిఎంసిల కెపాసిటితో గంధమల్ల ప్రాజెక్టు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జూలై 24, 1.5 టీఎంసీల నీరు నిలిపేలా గంధమల్ల ప్రాజెక్టును నిర్మిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గంధమల్లపై ఇప్పటివరకు రూపాయి పని కూడా జరగలేదని.. భూసేకరణపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని.. రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు ప్రాంతానికి లాభం జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్‌లో గంధమల్ల రిజర్వాయర్‌కు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని మల్లన్న కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్ర ఉత్తమ్.. గంధమల్ల గ్రామస్థులు ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. స్థానికులు భూసేకరణకు సహకరిస్తే ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. 4.28 టీఎంసీల కెపాసిటీ కావాలంటే గంధమల్ల మునిగిపోతుందన్నారు.



## ఆర్టీసీని చంపే ప్రయత్నం చేశారు: హరీశ్‌రావుకు మంత్రి పొన్నం కౌంటర్

హైదరాబాద్, జూలై 24, ఆర్టీసీ కార్మికులపై బీఆర్ఎస్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైరయ్యారు. ఆర్టీసీపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. గత పదేళ్లలో ఆర్టీసీ సంస్థను చంపే ప్రయత్నం చేశారని నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. "ఆర్టీసీ కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది.. ఆర్టీసీ కార్మికులను పీఆర్సీ పరిధిలోకి తెస్తామన్నారు. ఆర్టీసీ విలీనంపై ఎప్పటిలోగా అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటిస్తారు. కార్మికుల యూనియన్ పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? అని ప్రశ్నించారు. హరీశ్ రావు ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం ఇస్తూ.. బిఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. యూనియన్లు రద్దు చేసి ఇప్పుడు పునరుద్ధరణ గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినా గతంలో పట్టించుకోలేదని.. ఆర్టీసీ సొమ్మును గత ప్రభుత్వం వాడుకుందని చెప్పారు. ఆర్టీసీకి తాము రూ.300 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి కొత్త బస్సులు కొంటున్నామని.. ఆర్టీసీలో 3,035 మంది ఉద్యోగులను నియమిస్తున్నామని మంత్రి పొన్నం చెప్పారు.



## పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

### సమస్యలపై చర్చించేలా అవకాశం
### మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ): పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నపుడు బీఆర్ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్‌లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్



నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ పోడియంలోకి వెళ్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు. గతంలో నిరసనలను అణగదొక్కిన బీఆర్ఎస్.. ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజాస్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కుముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారామె. తండాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని, తండాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చే అంశం చర్చిస్తున్నామన్నారు. 1936 నాటి రెవెన్యూ గ్రామాలే ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. కాగా దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌లో ఫ్యూడల్ భావజాలం ఉందని, ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. దేవుడు ఇచ్చిన జన్మకు ఎవరు ఏం చేస్తారన్నారు. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలన్నారు. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారని, ఇతరుల సమర్థతను గుర్తించాలన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మత్రి సీతక్క స్పష్టం చేశారు.

## రైతుల కు టోకరా 19 కోట్ల 30 లక్షలు గాయత్రి యాజమాన్యం.?

### తీసుకున్న గాయత్రి ఫ్యాక్టరీ యాజమాన్యం..!
### గాయత్రి రైతులకు రుణమాఫీ వర్తిస్తుంది
### ఆందోళన అవసరం లేదు
### గాయత్రి యజమాన్యం



కామారెడ్డి జిల్లా (లోకంతీరు) జులై 24 2600 మంది రైతుల పేరిట రూ. 19 కోట్లు 30 లక్షలు బ్యాంక్ రుణాలు తీసుకున్న గాయత్రీ యాజమాన్యం-2003-2004 నుండి రైతుల పెరిట రుణాలు తీసుకుని చెల్లిస్తున్న గాయత్రీ ఫ్యాక్టరీరైతులకు సర్కార్ రుణామాఫీ చేయడంతో రైతుల ఫోన్లకు మెసేజ్లు 10 రోజులలో రైతుల మాఫీ డబ్బులను చెల్లిస్తాంరైతులుఆందోళన చెందవద్దు..! మాఫీ రుణాల డబ్బులను రైతులకు చెక్కులద్వార అందజేస్తాం.వైస్ ప్రసిడెంట్ వేణుగోపా(రావు సదాశివనగర్, రైతుల పెరిట గాయత్రీ షుగర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం2003-2004 సంవత్సరం నుండి నిజామాబాద్ పట్టణంలోని నాందేవ్వాడ యూనియన్ బ్యాంక్ నుండి టాయప్ కింద సూరిటి పై 2600 మంది రైతుల పెరిట రూ. 19కోట 30 లక్షల వరకు రుణాలు తీసుకుని ప్రతీ సంవత్సరం పెరిట రూ.19కోట్ల 30 లక్షల వరకు రుణాలు తీసుకుని ప్రతి సంవత్సరం చేల్లిస్తుందని గాయత్రీ షుగర్స్ ఫ్యాక్టరీ డీజీఎం మురళీ, ప్రసిడెంట్ శంకర్, వైస్ ప్రసిడెంట్ వేణుగోపాల్ రావు లు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లోగల గాయత్రీ షుగర్స్ ఫ్యాక్టరీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రసిడెంట్ వేణుగోపా(రావు మాట్లాడుతూ రైతుల పెరటి తీసుకున్న రుణాలను ప్రతీ సంవత్సరం బ్యాంక్ లో కట్టి రినివల్ చేస్తున్నట్లు తెలిపారు. సర్కార్ రుణామాఫీ చేసిన సందర్భంగా రైతుల డబ్బులను గాయత్రీ యాజమాన్యం చెక్కుల ద్వార అందిస్తామన్నారు. రైతుల డబ్బులను బ్యాంక్ ద్వార తీసుకుని అట్టి డబ్బులను కూలీల అడ్వాన్సుగా, ఎరువులు, విత్తనాలుకోసం వాడుతమన్నారు. అట్టి డబ్బులను ప్రతీ సంవత్సరం రినివల్ చేస్తున్నట్ల తెలిపారు. గతంలో రుణాలు మాఫీ కాలేదన్నారు. ప్రస్తుతం మాఫీ కావడంతో అట్టి డబ్బులను రైతులకు చెక్ రూపంలో అందిస్తామన్నారు. రైతుల పెరిట రుణాలు తీసుకుని వారికోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం గాయత్రీ షుగర్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశామన్నారు. రైతులను ఎప్పటికి మోసం చేయలేదన్నారు. రైతుల సహకారంతోను ఫ్యాక్టరీ నడుస్తుందన్నారు. కేన్ దేవలప్మెంట్ కోసం రైతుల నుండి సంతకాలు తీసుకుని రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులకు తెలువకుండ రుణాలు తీసుకోలేదన్నారు. బ్యాంక్ లో ఇప్పటి వరకు రూ.45 లక్షల చెల్లించినట్లు తెలిపారు. 10 రోజులలో బ్యాంక్ రుణాలను చెల్లిస్తామన్నారు. రుణామాఫీ డబ్బులను ఖాతలలో లేదా చెక్కుల ద్వార అందిస్తా మన్నారు. రైతుల ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ ఫ్యాక్టరీ పీవో వెంకటేశ్వర్లు, కేన్ డిపార్ట్మెంట్ ఏవోలు, ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి దీక్ష చేస్తే మేం మద్దతిస్తాం : హరీశ్‌రావు


న్యూఢిల్లీ:'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ జరుగుతోంది. ఈ చర్చలో భాగంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం



తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు.. లోక్‌సభలో కేంద్రం

న్యూఢిల్లీ: సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా



మంత్రి కిషన్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు

# సంపాదకీయం

గురువారం 25-07-2024

## తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలువార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

# ఉగ్రవాదులను జైలుకు లేదంటే నరకానికే పంపిస్తాం : కేంద్ర మంత్రి తీవ్ర హెచ్చరికలు

న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్ లో ఉగ్రదాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఉగ్రవాదులు ఘాతుకాలకు పాల్పడుతున్నారు. ఈ దాడుల్లో ఎంతో మంది జవాన్లు సైతం ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో యాక్టివ్‌గా ఉన్న ఉగ్రవాదులను జైలుకు తరలిస్తామన్నారు. లేదనంటే నరకానికే పంపిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం రాజ్యసభలో మాట్లాడుతూ.. జమ్మూ ప్రాంతంలో ఉగ్రదాడుల అంశాన్ని ప్రస్తావించారు. 'జమ్మూ కశ్మీర్‌లో క్రియాశీలకంగా ఉన్న ఉగ్రవాదులను జైలుకు పంపుతాం. లేదంటే నరకానికే పంపిస్తాం' అని తీవ్రంగా హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించదని స్పష్టం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాలను అంతం చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా జమ్మూ కశ్మీర్‌లో గత కొద్దిరోజుల్లోనే 28 మంది ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. ఈ దాడుల్లో కొందరు భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని మంత్రి సభకు వివరించారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకూ హిల్ స్టేట్‌లో భద్రతా బలగాలు దాదాపు 900 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు వెల్లడించారు.ఉగ్రదాడులపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కూడా రాయ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. 2004 ? 2014లో యూపీఏ ప్రభుత్వ హయాంలో జమ్మూకశ్మీర్‌లో 7,217 ఉగ్రవాద ఘటనలు జరిగాయని మంత్రి గుర్తు చేశారు. ఆ దాడుల్లో 2,829 మంది పౌరులు, భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. అయితే, బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆ సంఖ్య 67 శాతానికి తగ్గినట్లు చెప్పారు.2014 నుండి ఈ ఏడాది జూలై 21 వరకూ జమ్మూ ప్రాంతంలో 2,259 ఉగ్రవాద ఘటనలు జరిగినట్లు వివరించారు. ఇవి కూడా జరగకూడదని, దురదృష్టవశాత్తు ఉగ్రదాడులు జరిగాయన్నారు. దీనిపై ప్రతిపక్షాలు రాజకీయం చేయకూడదని పేర్కొన్నారు. ఇక ఎన్డీయే పాలనలో ఉగ్రవాద సంఘటనలు కూడా 69 శాతం తగ్గినట్లు వెల్లడించారు. జమ్మూ కశ్మీర్‌లో ప్రజలు ఇప్పుడు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని, భద్రతకు పూర్తి హామీ ఉందని సభలో వివరించారు.



# 14 గంటల పని ప్రతిపాదనపై ఐటీ ఉద్యోగుల నిరసన : మంత్రి ప్రియాంక్ ఖర్గే కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఐటీ ఉద్యోగుల పనివేళలు పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఉద్యోగులు భగ్గుమంటున్నారు. రోజుకు 14 గంటల పని ప్రతిపాదనకు నిరసనగా రాష్ట్ర ఐటీ ఉద్యోగులు చేపట్టిన సామూహిక ఈ-మెయిల్ క్యాంపెయిన్‌పై కర్నాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. ఐటీ పరిశ్రమల నుంచి వచ్చిన డిమాండ్లను కార్మిక శాఖ ముందుంచామని, దీనిపై చర్చలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని, తనకు తెలిసినంతవరకూ ఈ నిబంధన అన్ని ఐటీ కంపెనీలు, ఐటీ ఆధారిత కంపెనీలకు వర్తించేది కాదని స్పష్టం చేశారు. బిల్లులో పొందుపరిచిన పూర్తి నిబంధనలు ఆన్‌లైన్ క్యాంపెయిన్ చేపట్టిన వారికి తెలుసో లేదో అని మంత్రి వ్యాఖ్యానించారు. కాగా ఉద్యోగుల పనివేళలు పెంచాలనే నిర్ణయం ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే తీసుకున్న నిర్ణయం కాదని, పనివేళలు పెంచాలని స్వయంగా ఐటీ కంపెనీలే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ తెలిపారు.ఐటీ, ఐటీ అనుబంధ సంస్థలు, బీపీఓల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రోజుకు 12 గంటలకు పైగా పనిచేయడానికి వీలు కల్పించేలా నూతన బిల్లు అనమతిస్తుంది. నూతన బిల్లు చట్టరూపం దాల్చితే రోజులో అత్యధికంగా 14 గంటల చొప్పున పనిచేసే వెసులుబాటు కలుగుతుంది. ఇప్పుడు ఓవర్‌టైంతో కలిపి గరిష్ఠంగా 10 గంటల వరకూ మాత్రమే ఐటీ ఉద్యోగులతో పనిచేయించే వెసులుబాటు ఉంది. కర్నాటక ప్రభుత్వ నూతన ప్రతిపాదనపై కార్మిక సంఘాల నుంచీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది.




# విద్యార్థులకు మెరుగైన విద్య భోధన చేయాలి .

**పి.హెచ్.సి. లలో వైద్యులు అందుబాటులో ఉండాలి.**
**ధరణి పెండింగ్ ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ,జులై 24(న్యూస్ పల్స్)విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.చివ్వేంల,మోతే మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చివ్వేంల మండలంలోని జడ్.పి.హెచ్.సి పాఠశాలను తనిఖీ చేసి కలెక్టర్ విద్యార్థుల హాజరు రిజిస్టర్ ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఎ సబ్జెక్ట్ లో విద్యార్థులు వెనుకంజలో ఉంటారో ఉపాధ్యాయులు గుర్తించి వారిపై ప్రత్యేక చొరవ తీసుకొని పరీక్షల నాటికి అధిక మార్కులు వచ్చేలాగా కృషి చేయాలని ఉపాధ్యాయులకి సూచించారు .విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. మోతే పి హెచ్ సి ని తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు .తదుపరి మెడికల్ రికార్డ్, ఓ పి రిజిస్టర్ పరిశీలించారు.పి హెచ్ సి కి వచ్చే రోగులకు టెస్ట్ లు చేపట్టి వచ్చే రిపోర్ట్ ఆధారంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మోతే తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసి రికార్డ్స్ నిర్వహణ,ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి త్వరిగతిన దరఖాస్తులను పరిష్కరించి రైతుల సమస్యలు తీర్చాలని అధికారులకు సూచించారు.తదుపరి ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ని కలెక్టర్ పరిశీలించి గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల మార్పులచేర్పులను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మోతే ఎంపిడిఓ హరిసింగ్ నాయక్, తహశీల్దార్ సంఘమిత్ర, మెడికల్ అధికారి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కార్యక్రమం అమలులో మన జిల్లా ఆదర్శంగా నిలవాలి

**మహిళలకు జీవనోపాధి కల్పన ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**మహిళాశక్తిలో మన జిల్లా బ్రాండ్ క్రియేట్ చేయాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**మహిళా శక్తి అద్భుతమైన కార్యక్రమం ....**
**ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం.**
**జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల**

జయశంకర్ భూపాలపల్లి,,జులై 24(న్యూస్ పల్స్) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళాశక్తి కార్యక్రమంపై మండల, జిల్లా మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, డిపిఎం లు, ఏపియంలు, సిసిలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో అవగాహన సమీక్షా సదస్సు నిర్వహించారు. మహిళా సమాఖ్యల ద్వారా 13 అంశాలలో వ్యాపారులు నిర్వహణకు అవకాశం ఉన్నదని, మహిళా శక్తి యూనిట్లు ఎంపికపై మహిళా సమాఖ్య సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించడానికి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో 11 మండల, ఒక జిల్లా సమాఖ్యలున్నాయని తెలిపారు. 364 గ్రామ సమాఖ్యలు, 8050 మహిళా స్వయం సహాయక సంఘాల్లో 84645 మంది సభ్యులున్నారని తెలిపారు. వీటిలో 66 దివ్యాంగుల సంఘాలున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 255.82 కోట్లు బ్యాంక్ లింకేజీ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 61.06 కోట్లు లాక్ష్యాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత పటిష్టమైన వ్యవస్థ మహిళా సంఘాలేనని ఆర్థిక సాధికారత, సంపద సృష్టికి మహిళా సంఘాలు కేంద్రాలుగా మారడం ద్వారా అర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. 13 యూనిట్లు ఏర్పాటు లక్ష్యం కాగా 4561 మందిని ఎంపిక చేయాల్సి ఉన్నట్లు తెలిపారు.స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు ద్వారా వ్యాపారాలను ప్రోత్సహించి మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి ప్రధాన లక్ష్యమని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ వ్యాపారులు ఎంచుకుని, అవసరమైన నైపుణ్యాన్ని అందించడం ద్వారా వ్యాపారాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల ద్వారా రుణాలు అందుచేయనున్నట్లు తెలిపారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పనకు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథక లక్ష్యమని అన్నారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ఏర్పాటు, కష్టం హైయరింగ్ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ తదితర 13 రకాల జీవనోపాదులు కల్పన జరుగుతుందని సూచించారు.మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకం అద్భుతమైన కార్యక్రమమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మన జిల్లాను ఆదర్శంగా తయారు చేయాలని సూచించారు. మహిళా సంఘాలు ద్వారాజిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు కుట్టించే కార్యక్రమాన్ని చేపట్టామని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు అప్పగించామని తెలిపారు. ఏజెన్సీల నుండి దుస్తుల ఆర్డర్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ కు సూచించారు. నాణ్యత పాటించడం వల్ల వ్యాపారం వృద్ధి చెందుతుందని, తద్వారా మీరే ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. మన జిల్లాలో ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం, కొడవ టన్చ దేవాలయాలు, పాండవుల గుట్ట వంటి పర్యాటక ప్రాంతాలు న్నాయని అలాంటి తదితర జన సంచారం ఉండే ప్రాంతాలలో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు.

# బడ్జెట్ ఎఫెక్ట్. ఒక్కరోజులోనే భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు



న్యూఢిల్లీ: గత ఏడాది భారత్ 744 మెట్రిక్ టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇప్పటిదాకా ఉన్న 15 శాతం ట్యాక్స్‌ను బట్టిచూస్తే.. అటూఇటూగా 2.8 లక్షల కోట్ల రూపాయల విలువ అన్నమాట.ఈ మొత్తంలో 40వేల కోట్ల రూపాయల మొత్తాన్ని దిగుమతి సుంకం రూపంలో భారత్ చెల్లించింది. ఇప్పుడు ఈ మొత్తంలో కాస్త తగ్గే అవకాశం ఉంది. ఎందుకంటే బంగారంపై దిగుమతి సుంకాన్ని బడ్జెట్‌లో 15 శాతం నుంచి 11 శాతానికి తగ్గించారు. ఇందులో వ్యవసాయ-మౌలిక రంగాల సెస్ 5 శాతంగా ఉంది. ఈ సెస్ కాకుండా బంగారంపై ఆరుశాతం కస్టమ్స్ డ్యూటీ ఇప్పుడు అమల్లోకి వస్తుంది. ఈ లెక్కన కస్టమ్స్ సుంకం తగ్గించిన తొలి ఫలితం బంగారం వర్తకులకు మేలు జరగనుంది.పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. గోల్డ్, సిల్వర్‌పై 15 శాతంగా ఉన్న కస్టమ్స్ డ్యూటీని ఏకంగా 6 శాతానికి తగ్గించారు. ప్లాటినంపై కస్టమ్స్ డ్యూటీ 6.4 శాతంగా ప్రకటించారు.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనతో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మల్టీ కమాడిటీ ఎక్స్చేంజ్‌లో గోల్డ్ రేట్ భారీగా పడిపోయింది. ఎంసీఎక్స్‌లో గోల్డ్ ధర ఏకంగా 5.36 శాతం అంటే 3,897 తగ్గి 68,821 ధరకు పడిపోయింది. సిల్వర్ 4.21 శాతం అంటే 3,753 పడిపోయి 85,450 కి చేరుకుంది.హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. 22 క్యారట్ గోల్డ్ ధర 10 గ్రాములపై 2,750 తగ్గింది. దీంతో 67,700 నుంచి 64,950 ధరకు చేరుకుంది. 24 క్యారట్ గోల్డ్ ధర 10 గ్రాములపై ఏకంగా 2,990 తగ్గింది. 73,850 నుంచి 70,860 ధరకు చేరుకుంది.బంగారం ధర తులంపై 3,000 ధర తగ్గడం పసిడిప్రేమికులకు శుభవార్తే. ఇంకా గోల్డ్ రేట్స్ భారీగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. వెండి ధర చూస్తే హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండిపై ఏకంగా 3.500 తగ్గింది. దీంతో 99వేల నుంచి 88,000 ధరకు చేరుకుంది. ప్రస్తుతానికి బంగారం ధర మూడువేలు తగ్గినా.. రానున్న రోజుల్లో మరింత తగ్గుతుందని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అసలే రాబోయేది పండుగలు, శుభకార్యాల సీజన్. భారతలో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. సరిగ్గా ఇదే సమయంలో బంగారం, వెండి ధరలు పతనం కావడం పసిడి ప్రేమికులకు బిగ్ రిలీఫ్ అనే చెప్పాలి.

# కిటికీ నుంచి బస్సు ఎక్కుతుండగా అనూహ్య ఘటన..

**ఒక్కసారిగా ఊడొచ్చిన కిటికీ..!**



హైదరాబాద్, జూలై 24, మనలో చాలామంది బస్సు గానీ, రైలు గానీ, కారు గానీ ఎక్కగానే కిటికీ పక్కన సీటు కోసం ప్రయత్నిస్తాం. చాలామంది ముందుగానే కర్చీఫ్ వేసి మరీ విండ్ సీటు కోసం ఆరాటపడతారు.ప్రశాంతంగా గాలి వస్తుందని, చుట్టూ ప్రపంచాన్ని చూడొచ్చని వారి అభిప్రాయం. అయితే తాజాగా ఓ యువకుడు రద్దీ ఉన్న బస్సులో విండో సీటు కోసం ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. విండో ద్వారా బస్సులోకి వెళ్లాలనుకున్న సదరు యువకుడు నడుం విరగ్గొట్టుకున్నాడు. మహారాష్ట్రలో జరిగిన ఈ ఘటన సోషల్ మీడియా వేదికగా తెగ వైరల్ అవుతోంది.బస్సు ప్రయాణాల్లో సీటు కోసం ప్రయాణికులు పడే అవస్థలు నిత్యం చూస్తూనే ఉంటాం. ఎలాగైనా సీటు సంపాదించాలనే ఆతృతలో వినూత్న విన్యాసాలు చేస్తుంటారు. ఒకరినొకరు తోసుకుంటూ ఎక్కేస్తుంటే, మరికొందరు కిటికీల నుంచి లోపలికి దూరిపోతారు. తాజా ఘటన మహారాష్ట్ర ఆర్టీసీ బస్సులో ఓ విద్యార్థి ఇంటికి వెళ్లేందుకు వేచి చూశాడు. ఇంతలో ఓ బస్సు రానే వచ్చింది. అయితే ఆ బస్సు కోసం అప్పటికే చాలా మంది ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. తనకు సీటు దొరకడం కష్టంగా భావించిన సదరు విద్యార్థి ఎలాగైనా సీటు సంపాదించాలనే ఉద్దేశంతో బస్సు మధ్యలోకి వెళ్లి తన బ్యాగును కిటికీలో నుంచి లోపలికి విసిరేశాడు.ఆ తర్వాత తానూ కూడా కిటికీలో నుంచి బస్సులోకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే అప్పుడే గమత్తు చోటుచేసుకుంది. ముందుగా కిటికీని రెండు చేతులతో పట్టుకుని కాళ్లు లోపలికి పెట్టాడు. ఆ తర్వాత కిటికీపై అంచు పట్టుకుని లోపలికి దూరేందుకు ప్రయత్నించాడు. అయితే బస్సుకు ఉన్న కిటికీ మొత్తం ఊడిపోయి వచ్చేసింది.

# మద్యం మత్తులో కత్తిపోట్లు

హైదరాబాద్,మద్యం మత్తులో తన తోటి వ్యాపారస్థున్ని కత్తితో పొడిచి నసంఘటన కోఠిలోని ఎస్.వి మద్యం షాపులో జరిగింది.ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కోఠి ఎస్.వి వైన్ షాప్ పర్మిట్ రూమ్ లో భద్రతా సిబ్బంది లేకపోవడం వల్లనే ఈ ఘటన జరిగింది. ఎస్.వి వైన్ షాప్ యజమాని నిబంధనలకు వ్యతిరేకంగా రెండంతస్థులలో పర్మిట్ రూమ్ లు ఏర్పాటు చేసి మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## అది కుర్చీ కాపాడుకునే బడ్జెట్ : రబ్రీదేవి




న్యూఢిల్లీ: నిర్మలమ్మ బడ్జెట్‌పై విపక్షాల ముప్పేట దాడి కొనసాగుతున్నది. బిహార్, ఏపీలకు మాత్రమే మెరుగైన కేటాయింపులు ఉన్నాయని, ఇతర రాష్ట్రాలను గాలికొదిలేశారని మోదీ సర్కార్ వివక్షపై విపక్షం భగ్గుమంటోంది. పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు చేపట్టింది. ఇక ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుర్చీని కాపాడుకునే ప్రయత్నం మినహా మరొకటి కాదని బిహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నేత రబ్రీదేవి అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ అధికారంలో కొనసాగేందుకు మాత్రమే ఏపీ, బిహార్‌లకు కొద్దిపాటి నిధులు విదిల్చారని వ్యాఖ్యానించారు. బిహార్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని నితీష్ కుమార్ కోరుతున్నారని, అసలు ప్యాకేజ్‌లు ఇవ్వడం వల్ల ఏం జరుగుతుందని ఆమె ప్రశ్నించారు. బిహార్ ప్రజలకు ఉద్యోగాలు దక్కాలని, ధరల మంట నుంచి ఉపశమనం లభించాలని అన్నారు.ఫ్లైఓవర్లు నిర్మించారు కానీ, వాటిలో 20 వంతెనలు కుప్పకూలాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో బిహార్ ప్రజలను కేంద్ర ప్రభుత్వం వంచించిందని దుయ్యబట్టారు. ఇక లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రశ్నించగా, ఆయన చికిత్స పొందేందుకు ఆస్పత్రికి వెళ్లారని ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉ ందని రబ్రీదేవి పేర్కొన్నారు.

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం.. ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స




న్యూఢిల్లీ: బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం క్షీణించినట్లు తెలుస్తోంది. మంగళవారం అనారోగ్యానికి గురికావడంతో ఆయన్ని కుటుంబ సభ్యులు డిల్లీలోని ఎయిమ్స్ కు తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో లాలూ చికిత్స తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనారోగ్యం కారణంగా సోమవారం రోజే ఆయన పాట్నా నుంచి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిసింది. ల్యాండ్ ఫర్ జాబ్, దాణా కుంభకోణం కేసుల్లో లాలూ ప్రసాద్ సహా ఆయన కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ రెండు కేసుల్లో బెయిల్‌పై ఉన్నారు.కాగా, లాలూ ప్రసాద్ యాదవ్ గత కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. లాలూ కొన్నేళ్లుగా కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలతో సతమతమవుతున్నారు. 2022 నవంబర్‌లో ఆయనకు సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కూడా జరిగింది. ఆయన కుమార్తె రోహిణి.. లాలూకి కిడ్నీ దానం చేశారు. ఆ తర్వాత కొంత కాలానికి తిరిగి భారత్ వచ్చారు. అనారోగ్యం నుంచి కోలుకున్న లాలూ రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఇంతలోనే ఆరోగ్యం తిరగబెట్టినట్లు తెలుస్తోంది.

## జియాగూడ అగ్నిప్రమాదంలో తండ్రీ కూతుర్లు మృతి

హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జియాగూడలోని వెంకటేశ్వరనగర్ ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృతిచెందారు. అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నీచర్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను మార్పాలనుకునేలోపే పై అంతస్తులకు వ్యాపించాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన ఏడు కుటుంబాల వారిని రక్షించారు. అయితే రెండో సఅంతస్తులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసలు ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పదేండ్ల బాలిక శివప్రియ మరణించగా, మరికొద్ది సేపటికే ఆమె తండ్రి శ్రీనివాస్ కూడా మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.



# పార్టీకి ఓటేసిన వారిని పక్కనపెట్టి మద్దతిస్తున్న పార్టీల కొమ్ముకాస్తున్నారు : మోదీపై దయానిధి మారన్ ఫైర్





న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తమ పార్టీకి ఓటు వేసిన వారి కోసం కూడా పనిచేయడం లేదని, కేవలం తనకు మద్దతిస్తున్న పార్టీల కోసమే పనిచేస్తున్నారని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అన్నారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నుంచి ప్రధాని మోదీ సలహా తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తాను భావిస్తున్నానని చెప్పారు.లోక్‌సభలో బుధవారం దయానిధి మారన్ మాట్లాడుతూ కేవలం తనకు ఓటు వేసిన వారి కోసమే కాకుండా తనకు ఓటు వేయని వారి కోసం కూడా పనిచేస్తానని స్టాలిన్ చెబుతారని, ఇది తన బాధ్యతని ఆయన చెబుతుంటారని దయానిధి మారన్ గుర్తుచేశారు. కానీ ప్రధాని మోదీ మాత్రం తనకు ఓటు వేసిన ప్రజలనూ విస్మరిస్తున్నారని, కేవలం తనకు మద్దతిచ్చే పార్టీల బాగోగులనే పట్టించుకుంటున్నారని దుయ్యబట్టారు.కాగా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బుధవారం ఉదయం సమావేశాలకు ముందు కూటమి పార్టీలకు చెందిన ఎంపీలంతా పార్లమెంట్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇది అని ఆరోపించారు.

# ఆదాయా పెరిగినా అభివృద్ధి శూన్యం

### బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు

న్యూఢిల్లీ,జూలై24 : కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను,అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప- దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బ్జడెట్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్దిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవ టానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బ్జడెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బ్జడెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

# 4 రాష్ట్రాల్లో వైరస్.....




న్యూఢిల్లీ, జూలై 24, (న్యూస్ పల్స్) నిఫా, జికా, చాందీపురా ప్రాణాంతక వైరస్‌లు భారత్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు ఉత్తర భారతదేశంలో గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు చాందీపురా వైరస్‌తో సతమతమవుతుంటే, మహరాష్ట్రలో జికా వైరస్ విజృంభిస్తోంది. వీటికి తోడు కేరళలో నిఫా వైరస్ జోరు పెంచింది. మొత్తానికి 3 ప్రాణాంతక వైరస్‌లు 4 రాష్ట్రాలను వణికిస్తున్నాయి. తాగాగా గుజరాత్‌లో 50మంది చాందీపురా వైరస్ బారిన పడితే..వారిలో 16 మంది మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. గుజరాత్‌లో రోజు రోజుకూ చాందీపురా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. దాని పొరుగున ఉన్న మహారాష్ట్ర 2021 నుంచి అత్యధిక సంఖ్యలో జికా వైరస్ కేసులతో పోరాడుతోంది. మరోవైపు కేరళ రాష్ట్రంలో మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు నిఫా వైరస్ సోకి మరణించడంతో కేరళ ప్రభుత్వం వైరస్ నివారణ చర్యలను వేగవంతం చేస్తోంది. ఇది అంటువ్యాధి కావడంతో వైరస్ విస్తరించకుండా కేరళ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది.మహారాష్ట్రలో 2021 నుండి జికా వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజాగా జూలై 19 నాటికి అత్యధికంగా 38 జికా ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. పూణే జిల్లాలో 28 కేసులు నమోదవ్వగా.. కేరళలో కూడా పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఇటు కర్ణాటకలో జికా వైరస్ కారణంగా మరణం సంభవించింది. గర్భిణీ స్త్రీలు మరియు వారికి పుట్టబోయే పిల్లలకు తీవ్రమైన ప్రమాదాలకు ప్రసిద్ధి చెందిన జికా వైరస్ కేరళ, కర్ణాటకలో మొదట బయటపడింది,కనుగొనబడింది. ఈ వైరస్‌ల యొక్క వేగవంతమైన వ్యాప్తి భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. జికా వైరస్ ప్రధానంగా దోమ కాటు ద్వారా, అలాగే రక్తమార్పిడి, లైంగిక సంపర్కం, తల్లి పాలివ్వడం ద్వారా వ్యాపిస్తుంది, ఈ వైరస్ దేశవ్యాప్తంగా ఆందోళనను రేకెత్తిస్తోంది.నిఫా వైరస్ సోకి మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు మృతి చెందడంతో కేరళలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపా వైరస్ (ఔతిం)ని జూనోటిక్ వైరస్ అని వర్ణించింది, అంటే ఇది జంతువుల నుండి మనుషులకు సంక్రమిస్తుంది. ఇది కలుషితమైన ఆహారం లేదా ప్రత్యక్షంగా వ్యక్తి-నుంచి-వ్యక్తి పరిచయం ద్వారా కూడా వ్యాపిస్తుంది. పండ్ల గబ్బిలాలు వైరస్ యొక్క సాధారణ వాహకాలు, గబ్బిలాల లాలాజలం లేదా మూత్రం ద్వారా కలుషితమైన పండ్లను తినడం ద్వారా మానవులకు నిఫా వైరస్ సోకుతుంది. ప్రస్తుతం కేరళ ప్రభుత్వ నివేదిక ప్రకారం మరణించిన బాలుడి ప్రాథమిక సంప్రదింపు జాబితాలో 350 మంది ఉన్నారు, 100 మంది హై-రిస్క్‌గా వర్గీకరించబడ్డారు. అదనంగా, పశుసంవర్ధక శాఖ వైరస్ కోసం పందులతో సహా జంతువులను పరీక్షిస్తోంది. మలప్పురానికి చెందిన 68 ఏళ్ల వ్యక్తి, నిఫా వైరస్ లాంటి లక్షణాలతో మరణించిన బాలుడితో సంబంధం లేని పరిస్థితిలో కోజికోడ్ మెడికల్ కాలేజీలో చేరాడు.మహారాష్ట్రలోని ఓ గ్రామం పేరుతో చాందీపురా వైరస్‌కి ఆపేరు వచ్చింది. 1965లో ఈ వైరస్ బయటపడింది. ఈ వైరస్‌కి రాబిస్‌కు కారణమయ్యే వైరస్‌లతో దగ్గరి సంబంధం ఉంది. చాందీపురా వైరస్ ప్రభావం ప్రచారంపై ప్రజలకు అవగాహన చాలా తక్కువగా ఉంది. ఇది తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుంది, ముఖ్యంగా పిల్లలకు అధిక జ్వరం, మూర్ఛలు, అతిసారం, వాంతులు అకస్మాత్తుగా ప్రారంభమవుతాయి. తీవ్రమైన సందర్భాల్లో చాందీపురా వైరస్ సంక్రమణ కోమాతో పాటు మరణానికి దారితీస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం, ఎన్సెఫాలిటిస్, మెదడు వాపు సోకిన వారిలో మరణానికి ఈ వైరస్ ప్రధాన కారణంగా తెలుస్తోంది. గుజరాత్ ప్రస్తుతం చాందీపురా వైరస్ వ్యాప్తిని ఎదుర్కొంటోంది. వైరస్ సోకిన సాండ్‌ఫ్లైస్ లేదా డ్రైన్‌ఫ్లైస్ నుంచి కాటు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా చాందీపురా 50 కేసులు నమోదైతే వారిలో 16 మంది మరణించారు. వైరస్‌ని ఎదుర్కోవడానికి అక్కడి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రభావిత జిల్లాల్లో మలాథియాన్ పౌడర్‌ను పిచికారీ చేస్తున్నారు. జ్వరసంబంధమైన కేసులకు ఇంటెన్సివ్ చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నర్సులతో పాటు ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు వంటి అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం, చందీపురా వైరస్‌కు నిర్దిష్ట యాంటీవైరల్ చికిత్స లేదు, కాబట్టి రోగలక్షణ నిర్వహణపై దృష్టి సారించడంతో పాటు సంక్లిష్టతలను నివారించడంలో సహాయక సంరక్షణ అవసరం. హైదరాబాద్‌లో నార్వాక్ వైరస్ విజృంభిస్తోంది. గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి నార్వాక్ బాధితులు క్యూ కడుతున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే? ఆస్పత్రిలో చేర్పించి వైద్యులు. చికిత్స అందిస్తున్నారు. మరీ ముఖ్యంగా చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, కలుషిత ఆహారం, కలుషిత నీళ్లు తీసుకోవడం వల్ల ఈ వైరస్ ప్రబలుతుందని వైద్యులు అంటున్నారు

## యువత విద్య కోసం 4 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, జూలై 24, (న్యూస్ పల్స్) ఈ బడ్జెట్ లో అన్నింటికన్నా హైలెట్ ఏదైనా ఉందంటే.. 'ఉద్యోగ నైపుణ్య ప్రోత్సాహకాలు'.. ఇందులో భాగంగా 5 పథకాలు ప్రకటించారు. ఉద్యోగ కల్పన కోసం ఏకంగా 2 లక్షల కోట్లను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకూ ఏ బడ్జెట్ లోనూ ఇంత మొత్తం ఈ ఉద్యోగ కల్పనకు ఏ ప్రభుత్వం కేటాయించలేదు. ఈ పథకాల ద్వారా దేశంలో 4 కోట్ల 10 లక్షల మంది విద్యార్థులకు , ఉద్యోగులకు ప్రయోజనం కలుగబోతోంది. ఇది చాలా పెద్ద పథకంగా చెప్పొచ్చు.ఇదో బెస్ట్ స్కీం అని చెప్పొచ్చు..స్కీమ్ ఏలో 'మొట్టమొదటి సారి చదివి ఉద్యోగాలు చేసే విద్యార్థులకు' 15వేల రూపాయలు చెల్లిస్తారు. 2 కోట్ల 15 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడుతుంది.స్కీమ్ బీలో మ్యానుఫ్యాక్షరింగ్ రంగంలోని ఉద్యోగులకు 'ఈపీఎఫ్ఓ' కంట్రిబ్యూషన్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీని కోసం 52 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు.స్కీమ్ సీలో ఉద్యోగాలు ఇచ్చే ఎంప్లాయిర్ ల కోసం 3వేల రూపాయిలు ఈపీఎఫ్ లో ప్రభుత్వమే కడుతోంది.ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం రెండు భాగాల్లో మొదటి భాగానికి 44వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. రెండో భాగంలో 30వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు.

## పెచ్చులూడిన పాత ఇళ్లను తొలగించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్.





కామారెడ్డి,జూలై 24: పెచ్చులూ డిన ఇల్లు భవనాలనుతొలగించాలని కామారెడ్డిమున్సిపల్ చైర్ పర్సన్ గడ్డంఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోనిటేక్రియాల్ 13వ, వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రమాదకరమైన పెచ్చులు ఊడిపోయి ఉన్న ఇళ్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అలాగే రోడ్ల గుంతలను మురికి కాలువలను,ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని మంచినీటి సౌకర్యం ఉండేటట్టు చూడాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. పరిశు ద్ధ నిర్వాహనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని ఆమె అన్నారు.జోన్ 1,జోన్ 2, గా మాస్ క్లీనింగ్ కొరకు ఏర్పాట్లు చేశామని చైర్ పర్సన్ తెలిపారు., ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత వార్డ్ కౌన్సిలర్స్ శంకర్ రావు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, అంజద్,సాయిబాబా, పంపరి లతా శీనునాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. రవి పటేల్, పండు శ్రీకాంత్,ఒడెం సందీప్, చిట్టిబాబు, సుంకరి శ్రీనివాస్ బొట్టు కుర్మా మహిపాల్, రాజేష్,కుర్మా మనోహర్, కొనింటి స్వామి,గ్రామస్థులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్టారు : సీపీఐ




న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్ గురించి ప్రభుత్వం ఏం చెప్పినా మోదీ సర్కార్‌ను కాపాడుకునేందుకే ఈ బడ్జెట్ ముందుకొచ్చిందనేది వాస్తవమని సీపీఐ నేత అన్నీ రాజా అన్నారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే క్రమంలోనే ఏపీకి, బిహార్‌కు మాత్రమే బడ్జెట్ కేటాయింపులు మెరుగ్గా దక్కాయని ఆమె పేర్కొన్నారు. వరదలు, వెనుకబాటుతనంతో సతమమయ్యే ఇతర రాష్ట్రాలకు అదే ప్రాతిపదికన కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.సామాజిక రంగానికి కేటాయింపులు లేవని దుయ్యబట్టారు. మహిళా, శిశు సంక్షేమానికి జండర్ బడ్జెట్‌తో కలిపి రూ. 3 లక్షల కేటాయింపులు చేపట్టారని, ఈ కేటాయింపుల్లో ఎలాంటి పెంపూ లేదని అరకొరగా ఉన్నాయని అన్నీ రాజా అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బుధవారం ఉదయం సమావేశాలకు ముందు కూటమి పార్టీలకు చెందిన ఎంపీలంతా పార్లమెంట్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇది అని ఆరోపించారు.

## ప్రకటించిన ప్రాజెక్టులకూ నిధులివ్వలేదు : కేంద్ర బడ్జెట్‌పై కర్ణాటక ఫైర్

న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో కర్నాటకకు మొండిచేయి చూపడాన్ని నిరసిస్తూ ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడంపై రాష్ట్ర మంత్రి ఈశ్వర్ ఖండ్రే స్పందించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కర్నాకటకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కర్నాటకకు ఇచ్చిందేమీ లేదని పెదవివిరిచారు. కర్నాటకకు వారు ప్రకటించిన ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది కర్నాటకకు తీవ్ర అన్యాయం చేసినట్టేనని మంత్రి విమర్శించారు.కాగా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బుధవారం ఉదయం సమావేశాలకు ముందు కూటమి పార్టీలకు చెందిన ఎంపీలంతా పార్లమెంట్ (వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇది అని ఆరోపించారు.

# సినిమా తీరు

## ఆ స్టార్ హీరోతో ప్రశాంత్ నీల్ బ్యాక్ టూ బ్యాక్!



పాన్ ఇండియా స్టార్ ప్రశాంత్ నీల్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇండియాలో ఇప్పుడతడు ఓ సంచలనం. అతడితో సినిమాలు చేయాలని స్టార్ హీరోలే క్యూలో ఉన్నారు. 'కేజీఎఫ్', 'సలార్' విజయాలు నీల్ ని ఆస్థానంలో కూర్చుబెట్టాయి. ఇప్పటికే యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఓ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. అలాగే సలార్ -2ని తెరకెక్కించాల్సి వుంది. ఇవి ఎప్పుడు పట్టాలెక్కుతాయి? అన్నది క్లారిటీ లేదు. సెప్టెంబర్ నుంచి తారక్ సినిమా మొదలవుతుందనే ప్రచారంలో ఉంది. కానీ అందులో వాస్తవం ఏంటి? అన్నది తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రశాంత్ నీల్ గురించి మరో ఇంట్రెస్టింగ్ ప్రచారం జరుగుతోంది. కోలీవుడ్ స్టార్ తల అజిత్ తో ఏకంగా బ్యాక్ టూ బ్యాక్ ప్రాజెక్ట్ లు ప్లాన్ చేస్తున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. అజిత్ మాస్ ఇమేజ్ ని దృష్టి లో పెట్టుకుని రెండు సినిమాలు తెరకెక్కించే ప్రణాళికతో నీల్ మూవ్ అవుతున్నట్లు వినిపిస్తోంది. ఒకటి భారీ యాక్షన్ డ్రామాగా ఉంటుందని, మరొకటి కేజీఎఫ్ కొనసాగింపు కథ 'కేజీఎఫ్-3' అని వినిపిస్తుంది. ఇందులో మొదటి చిత్రం 2025లో ప్రారంభమవుతుందిని, దాన్ని 2026లో విడుదల చేసే ప్లాన్ లో ఉన్నట్లు ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఇదే నిజమైతే అజిత్ అభిమానులకు పండగే. ఇప్పటికే ఆ కాంబినేషన్ లో సినిమా చూడాలని ఆశపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా నీల్ కి తమ అభ్యర్థనలు చేసారు. దీంతో ఈ ప్రచారం అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. అన్నది చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ పూర్తి చేయాల్సిన సినిమాలు రెండు ఉన్నాయి. అవే 'సలార్ -2 'ఒకటి కాగా, యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో రెండవది. తారక్ సెప్టెంబర్ నుంచి డేట్లు ఇచ్చినట్లు ప్రచార సాగుతోంది. అలాగే ప్రభాస్ కూడా రాజాసాబ్ తో పాటు సలార్ -2ని పట్టాలెక్కించే ప్లాన్ లో ఉన్నట్లు వినిపిస్తుంది. ఒకవేళ ప్రశాంత్ నీల్ ముందుకొస్తే ఈ రెండు సినిమాలు పూర్తి చేయడానికే మూడేళ్లు పడుతుంది. అంత సమయం తీసుకోకపోయినా రెండేళ్లు మినిమంగా పడుతుంది. అంటే అజిత్ తో సినిమా అనుకుంటే 2026 చిరికల్లా సాధ్యమవుతుంది. అలా కాకుండా ఈ ప్రచారం నిజమైతే వీళ్లిద్దర్నీ పక్కనబెట్టి ప్రశాంత్ నీల్ అజిత్ తో రంగంలోకి దిగాల్సి ఉంటుంది.

## కల్కి ఇచ్చిన బూస్ట్ అంతా ఇంతా కాదు

డార్లింగ్ ప్రభాస్ కల్కి 2898ఏడీ మూవీ ఈ ఏడాది బాక్సాఫీస్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఏకంగా వెయ్యి కోట్ల కలెక్షన్స్ ని వరల్డ్ వైడ్ గా అందుకోవడంతో పాటు రిలీజ్ అయిన అన్ని భాషలలో డిస్ట్రిబ్యూటర్స్ కి లాభాలు అందించింది. అలాగే కల్కి ముందు వరకు టాలీవుడ్ లో వరుస ఫెయిల్యూర్స్ కారణంగా సింగిల్ స్క్రీన్ థియేటర్స్ యజమానులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. కనీసం థియేటర్స్ మెయింటెనెన్స్ కి సరిపడా కలెక్షన్స్ కూడా సినిమాల నుంచి రాలేదు - ఆ స్టార్ హీరోతో ప్రశాంత్ నీల్ బ్యాక్ టూ బ్యాక్! తెలంగాణాలో అయితే ఒకానొక దశలో సింగిల్ స్క్రీన్ థియేటర్స్ లో క్లోజ్ చేసేంత వరకు యజమానులు వెళ్లిపోయారు. నష్టాలతో థియేటర్స్ నడపడం సాధ్యం కాదని చేతులెత్తేశారు. కొన్ని రోజులు హైదరాబాద్ కి వెలుపల సింగిల్ స్క్రీన్ థియేటర్స్ మూతబడిపోయాయి. ఏపీలో కూడా సింగిల్ స్క్రీన్ థియేటర్స్ పరిస్థితి ఇంచుమించు అలాగే ఉండేది. అయితే కల్కి 2898ఏడీ రిలీజ్ తో థియేటర్స్ యజమానులు కొద్దిగా కోలుకున్నారు. ఈ ఏడునెలల కాలంలో టాలీవుడ్ లో గట్టిగా చూసుకుంటే మూడు బ్లాక్ బస్టర్ హాట్స్ మాత్రమే ఉన్నాయి. హనుమాన్, టిల్లు స్క్వేర్, కల్కి 2898ఏడీ సినిమాలు మాత్రమే థియేటర్స్ యజమానులుకి కొంత లాభాలు తెచ్చిపెట్టాయి. మిగిలిన సినిమాలు అన్ని రెండు, మూడు రోజులకే ప్రేక్షకులు లేక బోసిపోతూ ఉండేవి. ఇదిలా ఉంటే సింగిల్ స్క్రీన్స్ కి కల్కి మూవీ తిరిగి పునర్జీవం పోసిందని డైరెక్టర్ మారుతి అన్నారు. తాజాగా ఆయన ఓ మ్యూజిక్ ఈవెంట్ లో పాల్గొన్నారు. ఏ సందర్భంగా మాట్లాడుతూ కల్కి సినిమా సక్సెస్ చాలా మందికి ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ మూవీతో ప్రేక్షకుల ఎక్స్ పెక్టేషన్స్ పెరిగాయని, తనని



మరింత మోటివేట్ చేసిందని అన్నారు. అందుకే రాజాసాబ్ సినిమాని మరింత బాధ్యతగా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తన కూతురు హియ దాసరి కూడా అన్ అఫీషియల్ గా వర్క్ చేస్తుందని మారుతి తెలిపారు. అయితే రాజాసాబ్ సినిమాకి సంబందించిన అప్డేట్స్ మాత్రం మారుతి షేర్ చేసేందుకు ఆసక్తి చూపించలేదు. చాలా రోజుల తర్వాత రాజాసాబ్ తో డార్లింగ్ ఒక కమర్షియల్ ఆల్బమ్ చేయబోతున్నాడని ఈ ఈవెంట్ లో మ్యూజిక్ డైరెక్టర్ థమన్ తెలియజేశారు. ప్రభాస్ నుంచి మంచి డాన్స్ నెంబర్స్ కూడా ఉంటాయని క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో ప్రభాస్ కి జోడీగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు.

## విరాట్ కోహ్లీ-గంభీర్ రిలేషన్‌పై మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా కీలక వ్యాఖ్యలు..!




టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ఎలాంటి సమస్య తనకు కనిపించడం లేదని భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా పేర్కొన్నారు. గౌతీ శ్రీలంక టూర్‌తో హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించనుండగా.. వన్డే సిరీస్‌లో కోహ్లీ చేరనున్నాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో అప్పటి లఖనవూ సూపర్ జెయింట్స్ మెంటార్ అయిన గంభీర్, ఆర్‌సీబీ ఆటగాడైన కోహ్లీ మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య దూరం పెరిగిందని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం గౌతమ్ గంభీర్ హెడ్‌కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడంతో.. ఈ క్రమంలో ఇద్దరి మధ్య రిలేషన్ ఎలా ఉంటుందనే విషయంపై చర్చ జరుగుతున్నది.దీనిపై ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆశిష్ నెహ్రా స్పందించాడు. గత ఐపీఎల్ సీజన్‌లో ఇద్దరి మధ్య సాన్నిహిత్యం కనిపించిందని.. ఇద్దరు కలిసిపోయారన్నారు. శ్రీలంక పర్యటనకు బయలుదేరే ముందు కోహ్లీతో గంభీర్‌ఆ తన రిలేషన్‌పై స్పందించాడని తెలిపారు. డ్రెస్సింగ్ రూమ్ లోపల ఇద్దరి మధ్య విభేదాలు ఉండవని నెహ్రా అభిప్రాయపడ్డాడు. గంభీర్, కోహ్లీ ఇద్దరూ చాలా ప్యాషనేట్‌గా ఉంటారని, డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నప్పుడు జట్టు కోసం ఒక్కటవుతారని నెహ్రా స్పష్టం చేశాడు.కోహ్లీ, గంభీర్ ఇద్దరూ ఉద్వేగభరితమైన వ్యక్తులని.. ఇద్దరూ జట్టు కోసం ఆడినప్పుడల్లా ప్రత్యర్థి జట్టును ఇబ్బంది పెట్టేవారని తెలిపాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో కలిసి ఉన్నప్పుడు జట్టు కోసం ఐక్యంగా ఉంటారని పేర్కొన్నాడు. గంభీర్ ఎప్పుడూ ముక్తసరిగా ఉంటాడని, తన మనసులోని మాటను మాత్రమే వింటాడని నెహ్రా తెలిపాడు. గంభీర్ పారదర్శకంగా ఉండడం మంచిదేనన్నాడు. ప్రతి ఒక్కరికీ సొంత కోంచింగ్ శైలి ఉంటుందని తాను భావిస్తున్నానని నెహ్రా చెప్పాడు. ఇదిలా ఉండగా.. భారత జట్టు ఈ నెల 27 నుంచి శ్రీలంకతో మూడు మ్యాచుల టీ20 సిరీస్ ఆడనున్నది. టీ20ల నుంచి కోహ్లీ రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆగస్టు 2న మొదలయ్యే వన్డే సిరీస్‌కు ముందు కోహ్లీ జట్టుతో చేరనున్నాడు

## ఉమెన్స్ టి20 ఆసియా కప్: సెమీస్‌కు భారత్


దంబుల్లా: ఆసియా కప్‌లో భారత మహిళా క్రికెట్ టీమ్ హ్యాట్రిక్ విజయం సాధించింది. వరుసగా మూడు మ్యాచుల్లో గెలిచిన టీమిండియా గ్రూప్‌ఎలో అగ్రస్థానంలో నిలిచి సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం నేపాల్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మరోవైపు యుఎఇపై విజయం సాధించిన పాకిస్థాన్ కూడా సెమీస్‌కు దూసుకెళ్లింది.ఇక నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 178 పరుగులు సాధించింది. ఓపెనర్లు షెఫాలీ వర్మ, హేమలత జట్టుకు శుభారంభం అందించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన షెఫాలీ 48 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 81 పరుగులు సాధించింది. హేమలత ఐదు ఫోర్లు, సిక్స్‌తో 47 పరుగులు చేసింది. ధాటిగా ఆడిన జెమీమా రోడ్రిగ్స్ 15 బంతుల్లోనే ఐదు ఫోర్లతో అజేయంగా 28 పరుగులు సాధించింది. దీంతో భారత్ మెరుగైన స్కోరును సాధించింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన నేపాల్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లకు 96 పరుగులు మాత్రమే చేసి పరాజయం చవిచూసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ మూడు, అరుంధతి, రాధా యాదవ్ రెండేసి వికెట్లను పడగొట్టారు.

## కుర్ర హీరోతో నయనతార రొమాన్స్!




లేడీ సూపర్ స్టార్ వరుసపెట్టి ఉమెన్ సెంట్రిక్ చిత్రాలకు సైన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కథ నచ్చితే చాలు అనుభవంతో పనిలేదంటూ అమ్మడు మందుకెళ్లిపోతుంది. ఇప్పటికే నాలుగైదు సినిమాలు లైన్ లో పెట్టింది. అందులో విష్ణు ఎడ్విన్ అనే కొత్త కుర్రాడు డైరెక్ట్ చేసే సినిమా ఒకటి. ఇందులో నయనతార ఏకంగా తనకన్నా ఐదేళ్లు చిన్న వాడైన నటుడితోనే రొమాన్స్ కి రెడీ అయింది.స్టోరీ డిమాండ్ మేరకు నటించాల్సి రావడంతో నయన్ మరో మాట లేకుండా డైరెక్టర్ కి ఒకే చెప్పింది. ఆ నటుడు కవిన్ రాజు. ఇతడు ఇప్పటికే నాలుగైదు సినిమాలు చేసాడు. 'బిగ్ బాస్' కంటెంస్ట్ గానూ ఫేమస్ అయ్యాడు. ఎడ్విన్ రాసిన పాత్రతకు కవిన్ రాజ్ పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో అతడిని ఒప్పించాడు. ప్రేమకు వయసుతో సంబంధం లేదనే కాన్సెప్ట్ తో తెరకెక్కుతుంది. కేవలం ప్రేమ అనే కోణంలోనే హైలైట్ చేస్తూ నయన్-కవిరాజ్ పాత్రల మధ్య బలమైన బంధాన్ని చెప్పబోతున్నాడుట. భిన్న వయసుల మధ్య ప్రేమ గెలుస్తుందా? లేదా? అన్నది హైలైట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నయన్ అతడితో కొన్ని ఘాటైన సన్నివేశాల్లోనూ నటిస్తుందని సమాచారం. ఇటీవలే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. నయన్-కవిన్ జంటగా రొమాంటిక్ గా ఉన్న ఓ ఫోటోని కూడా పంచుకున్నాడు. ఆ ఫోటో కింద కొత్త ప్రాయణం మొదలైందని రాసుకొచ్చాడు. అంటే ఈ ప్రయాణం నయనతారకి సంబంధించిందా? తన మేకింగ్ కి సంబంధించిందా? అన్నది నెటి జనులకు డౌట్.నయనతా హాట్ పెర్ఫార్మెన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. కెరీర్ ఆరంభంలో హీరోలతో ఇంటిమేంట్ సన్నివేశాల్లో చెలరేగిన బ్యూటీ. లిక్ కిస్సులు...బెడ్ రూమ్ సన్నివేశాల్లో ఏమాత్రం సముచాయించకుండా నటించిన అనుభవం ఉంది. ఆ విషయంలో పూర్తిగా దర్శకుల హీరోయిన్ అని చాలాసార్లు ప్రూవ్ చేసింది. మరి వివాహం తర్వాత అలాంటి సన్నివేశాలకు ఆ స్థాయిలో ప్రాధాన్యత ఇస్తుందా? లేదా? అన్నది చూడాలి.

## అందానికే మరో అందం....









## వర్షాకాలంలో ప్రైవేట్ పార్ట్స్ లో దురద నివారించే హోం రెమెడీస్



నిణ వర్షాకాలంలో స్త్రీ, పురుషులిద్దరి ప్రైవేట్ పార్ట్స్‌లో దురదలు సాధారణంగా వచ్చే సమస్య. ఈ రోజుల్లో చెమటలు పట్టడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది, ఫలితంగా దురద లేదా మంట వంటి సమస్యలు వస్తాయి. ప్రైవేట్ భాగాలలో దురద ఇతరుల ముందు అసౌకర్యాన్ని మరియు ఇబ్బందిని కలిగిస్తాయి. ఇది పెద్ద సమస్య కానప్పటికీ, ఈ సమస్యను విస్మరించడం వల్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే కొన్ని హోం రెమెడీస్‌తో ఈ సమస్యను అధిగమించవచ్చు. బహిరంగంగా ఇబ్బంది పడకుండా, ఈ కొన్ని మన వంటగదిలో పదార్థాలను అనుసరించడం ద్వారా మీరు ఈ సమస్యను అధిగమించవచ్చు. కాబట్టి ఈ హోం రెమెడీస్ ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం. ఉద్యోగం దొరకడం లేదా..? అయితే ఈ మంత్రాన్ని పారాయణం చేస్తే ఫలితం మీరే చూస్తారు..!! మిథున రాశి వారికి చురుకుదనం ఎక్కువ..పూర్తి లక్షణాలను తెలుసుకోండి..!! వేప ఆకులు వేపలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇది యాంటీ ఫంగల్, ఇది శరీరంలో ఇన్ఫెక్షన్లు పెరగకుండా నిరోధిస్తుంది. దీనిని ఉపయోగించాలంటే కొన్ని వేప ఆకులను స్నానపు నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయాలి. లేదా వేప ఆకులను నీటిలో వేసి 10 నిమిషాలు ఉడికించాలి. నీరు చల్లబడిన తర్వాత, ఈ నీటితో మీ ప్రైవేట్ భాగాలను కడగాలి. వంట సోడా బేకింగ్ సోడా బాత్ తీసుకోవడం వల్ల ఈస్ట్ ఇన్ఫెక్షన్లు అలాగే దురద నుండి ఉపశమనం పొందవచ్చు. బేకింగ్ సోడా యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉన్నట్లు 2012 ఓ అధ్యయనంలో కనుగొన్నారు. బేకింగ్ సోడా ఈస్ట్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కణాలను నాశనం చేస్తుందని 2014 అధ్యయనం కనుగొంది. దీన్ని ఉపయోగించడానికి, మీ స్నానపు నీటిలో అర కప్పు బేకింగ్ సోడా కలపండి మరియు దానిని కరిగించండి. ఇప్పుడు బాత్ టబ్‌లో 10-20 నిమిషాలు కూర్చోండి.చర్మానికి టీ ట్రీ ఆయిల్ టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి దురద మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇందుకోసం 4 నుంచి 6 చుక్కల టీ ట్రీ ఆయిల్ తీసుకుని ప్రైవేట్ పార్ట్ పై భాగంలో రాసి కొంత సమయం తర్వాత కడిగేయాలి. కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!! చర్మానికి కొబ్బరి నూనె ప్రైవేట్ పార్ట్స్‌లో మంట మరియు దురద వంటి సమస్యలు ఉంటే గోరువెచ్చని కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు చేయాల్సిందల్లా కొబ్బరి నూనెను కొద్దిగా వేడి చేసి నేరుగా మీ ప్రైవేట్ భాగాలపై రాయండి. చర్మం దురద కోసం ఆపిల్ సైడర్ వెనిగర్ యాపిల్ సైడర్ వెనిగర్ యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది, ఇది బ్యాక్టీరియా నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. ప్రైవేట్ భాగాల దురద నుండి ఉపశమనం పొందడానికి 1 గ్లాసు నీటిలో 2 టీస్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ కలపండి. నీరు మరియు ఆపిల్ సైడర్ వెనిగర్ మిశ్రమంతో ప్రతిరోజూ ప్రైవేట్ భాగాలను శుభ్రం చేయండి. ఇది మీకు దురద మరియు ప్రైవేట్ మొటిమల నుండి కూడా ఉపశమనం ఇస్తుంది. పెళ్లైన 3 నిమిషాలకే పెళ్లి పెటాకులైంది..ఎందుకో తెలుసా?వరుడు ఆపని చేయడం వల్లే.. ఆహారంలో పెరుగు మరియు తేనెను ఉపయోగించడం పెరుగులో ప్రీబయోటిక్స్ ఉంటాయి, ఇవి ప్రైవేట్ భాగాలలో దురద మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పెరుగులో తేనె కలపడం రెండు విధాలుగా పనిచేస్తుంది. మొదటిది, తేనెలో నొప్పిని తగ్గించే అదనంగా, ఇది బ్యాక్టీరియా అసమతుల్యతను సరిచేయడంలో సహాయపడుతుంది, తద్వారా మీరు ఈస్ట్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదంలో ఉండరు. మీరు పెరుగు మరియు తేనె మిశ్రమాన్ని తినవచ్చు. అలాగే ఈ రెండు పదార్థాలను మిక్స్ చేసి ప్రైవేట్ పార్ట్ పై భాగంలో అప్లై చేయడం వల్ల శీఘ్ర ఫలితాలు పొందవచ్చు. ఇది మీకు త్వరలో ఉపశమనం కలిగిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.